www.samasamajam.in

# సమ సమాజం

తెలుగు దిన పత్రిక

తెలంగాణ | ఆది వారం 10 జూలై 2022 | ఎడిటర్ : గోసుకొండ పృద్విరాజు | సంపుటి - 07, సంచిక-100 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# అమర్‌నాథ వద్ద ముమ్మరంగా సహాయక చర్యలు

- 16కు చేరిన మృతుల సంఖ్య
- మరో 40మంది ఆచూకీ గల్లంతు
- 15వేల మందిని రక్షించిన రెస్క్యూ బృందాలు
- తనకళ్లెదుటే దుర్ఘటన జరిగిందన్న ఎమ్మెల్యే రాజాసింగ్




**శ్రీనగర్, జూలై 9 (సమ సమాజం):** అమర్‌నాథ్ యాత్రలో సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగుతు న్నాయి. శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షంతో అమర్‌నాథ్‌లో భారీ వరదలు సంభవించాయి. వేలాది మంది ఈ వరదల్లో చిక్కుకుని విలవిల్లాడారు. ఇప్పటివరకు 15వేల మందిని రక్షించగా..16 మంది మృతి చెందారు. 40మంది ఆచూకీ లభ్యం కాలేదు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఆర్మీ, ఐటీబీపీ బృందాలతో పాటు స్థానిక పోలీసులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. గాయపడ్డ 21 మందికి మెరుగైన చికిత్స అందించేందుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన హెలికాప్టర్ లో ఆస్పత్రికి తరలిస్తున్నారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా లద్దాఖ్ లోయలో హెలికాప్టర్ల ద్వారా గాయపడిన యాత్రికులను బల్తాల్ కు తీసుకెళుతున్నారు. ఆర్మీ అధికారులు జమ్మూకశ్మీర్ కు చేరుకుని సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. గల్లంతైనవారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కుండపోతగా వాన కురుస్తున్న సమయంలో అమర్‌నాథ్ గుహ దగ్గర దాదాపు 12 వేల మంది యాత్రికులు ఉన్నట్లు సమాచారం. వరదల్లో చనిపోయిన వారికి రాష్ట్రపతి రామ్‌నాథ్, ప్రధాని మోడీ సంతాపం తెలిపారు. అమర్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులకు అన్ని విధాలుగా సాయం చేస్తున్నట్లు మోడీ తెలిపారు. అమర్ నాథ్ లో ప్రతికూల వాతావరణంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు చెప్పారు. ఇప్పటివరకు వరదల్లో 16 మంది చనిపోయారని..40 మంది యాత్రికులు

3

## కష్టాల కొలిమిలో కౌలు రైతులు

పంట వేసింది మొదలు అమ్ముకునే వరకు నష్టాలే

భూ హక్కులు లేకపోవడంతో తిప్పలు



**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** కౌలురైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర రంగాలకు చెందిన వారికి వ్యవసాయం చేసే ఆసక్తి లేకపోవడంతో పాటు సాగు కష్టాలను ఎదుర్కొనే పరిస్థితులు లేక తమ భూములను కౌలుకు ఇచ్చేస్తుంటారు. ప్రభుత్వం ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు విడతలుగా అందిస్తున్న రైతు బంధు సాయం పట్టాదారైన రైతుల ఖాతాల్లోనే జమ అవుతోంది. పంటను సాగు చేసిన కౌలు రైతు పేరు ఎక్కడా లేకుండా పోయింది. ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధులో కౌలు రైతు ఊసే లేకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. పంటలు సాగు చేసి ఎరువులు, కలుపు తీయాల్సిన పరిస్థితుల్లో పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. బ్యాంకులు సైతం కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. గతంలో కౌలు రైతులకు రుణ అర్హత కల్గిన కార్డులను జారీ చేసేవారు. తెలంగాణ ప్రభుత్వం కొంత కాలంగా భూములన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేసింది. కొత్తగా జారీ చేసిన డిజిటల్ పాస్

3

## ముస్లింలకు కెసిఆర్ బక్రీద్ శుభాకాంక్షలు



**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** ముస్లింలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా ఇస్లాం మతస్థులు జరుపుకునే పవిత్ర పండుగ బక్రీద్ అని సీఎం అన్నారు. భక్తిని, త్యాగ గుణాన్ని బక్రీద్ పండుగ చాటి చెప్తుందని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా, దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ మానవాళికి ఇస్తున్నదని సీఎం కేసిఆర్ చెప్పారు. తమకు కలిగిన దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుందని సీఎం పేర్కొన్నారు.

## గిరిజన బతుకుల్లో మట్టికొట్టడానికా సిఎం అయ్యింది

పోడు భూముల సమస్య పరిష్కరిస్తానన్న హామీ ఏదీ

పోడు రైతుల సమస్యలపై ఎందుకీ నిర్లక్ష్యం

నిలదీసిన బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్



**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యింది గిరిజనుల బతుకుల్లో మట్టి కొట్టడానికా అని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రశ్నించారు. పోడు భూముల సమస్య పరిష్కరిస్తానన్న సీఎం హామీ ఏమైందని నిలదీశారు. పోడు రైతులు ఆందోళన చేస్తున్నా, వారిపై దాడులు చేస్తున్నా చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2005లో పార్లమెంట్‌లో అప్పటి కేంద్రప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు కల్పించే చట్టం ప్రవేశపెట్టిందని..2006లో దీనికి పార్లమెంట్ ఆమోదం తెలిపిందన్నారు. 2014 వరకే 93,494 కుటుంబాలకు 3లక్షల 92 ఎకరాలకు హక్కు పత్రాలు కూడా ఇచ్చారని చెప్పారు. భూమి పుత్రులుగా జీవించే గిరిజనులకు అప్పటి ప్రభుత్వం హక్కు పత్రాలు ఇచ్చిందన్నారు. గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాల్సిన అవసరం వుందని సీఎం కేసీఆర్ స్వయంగా చెప్పారని ఈటల తెలిపారు. అసెంబ్లీలో జులై 19, 2019, అక్టోబర్ 1 2021, మార్చి 15 2022 న పోడు భూములపై కేసీఆర్ మాట్లాడారని చెప్పారు. పోడు భూముల వ్యవహారాన్ని తేలుస్తా. నేనే బయలుదేరుతా..అన్ని జిల్లాలకు పోదాం. నేనే కాదు మంత్రులు, అధికారుల్ని తీసుకొస్తా. వాళ్ల ముందే ప్రజాదర్బార్ పెట్టి ఇది పోడు భూమి..ఇది పట్టా అని తేల్చేస్తాం. ఇంచు భూమి కూడా అన్యక్రాంతం కానివ్వం. వారికి రైతు బీమా, రైతుబంధు ఇస్తాం అంటూ కేసీఆర్ ప్రకటించారని ఈటల చెప్పారు. టీఆర్ఎస్ 2014, 2018 మ్యానిఫెస్టోలలో అటవీ ప్రాంతాల్లోని గిరిజన, గిరిజనేతర రైతుల భూ వివాదం పరిష్కరించి యజమాన్య హక్కు కల్పిస్తామని హామీ ఇచ్చారని కానీ అది ఇప్పటివరకు అమలుకాలేదని విమర్శించారు. కేసీఆర్ భూములు

3

## జిల్లాలో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతల్లో నీరు

వరదప్రాంతాల్లో పర్యటించిన మంత్రి ఇంద్రకరణ్



**ఆదిలాబాద్, జూలై 9 (సమ సమాజం):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో చాలా ప్రాంతాల్లో వాగులు పొంగడం, రోడ్లన్నీ జలయం కావడం, కొన్నిచోట్ల ఇళ్లు నీటమునిగిన సంఘటనలు జరిగాయి. ఈ పరిస్థితుల్లో అధికారులు సహాయ కార్యక్రమాలు పెద్దయెత్తున చేపట్టాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆదేశించారు. అలాగే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.ఎడతెరిపి లేని వర్షాల వల్ల ప్రభావితమైన ప్రాంతాలైన శాస్త్రి నగర్, శాంతి నగర్, మంచిర్యాల చౌరస్తా, నటరాజ నగర్ , బుధవార్ పేట్, హరిజన వాడ, డాక్టర్స్ లేన్ లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పర్యటించారు. వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను, నాలాలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల పైన అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు మరో రెండు మూడు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉన్ననేపథ్యంలో ఎలాంటి నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



## సంపాదకీయం

# వైసిపిది ఆత్మస్తుతి-పరనింద !

వైసిపి ప్లీనరీ జరుగుతున్న తీరు ఆత్మస్తుతి పరనింద అన్నరీతిలో ఉంది. మూడేళ్లలో 90శాతం హామీలు నెరవేర్చామని సిఎం జగన్ ప్రకటించుకున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎపిని అద్భుతంగా తీర్చిదిద్దామని చెప్పుకున్నారు. మంత్రులు, ఇతరనేతలు అంతా జగన్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. అహో ఓహో అంటూ ఆకాశానికి ఎత్తారు. నిజానికి ఆత్మవిమర్శ చేసుకుని ఫలానా చేసాం..ఫలానా చేయలేదని చెబితే బాగుండేది. అలా కాకుండా అంతా స్వర్గతుల్యం చేశామన్న రీతిలో ప్లీనరీలో నేతలు కూడా ప్రకటిం చుకున్నారు. చంద్రబాబును, జనసేనను తిట్టిపోయడానికి కూడా సమయం కేటాయించారు. ఇకపోతే విజయమ్మ రాజీనామా కూడా వైసిపి వ్యూహంలో భాగంగానేచూడాలి. తెలంగాణలో ఆస్తులు కాపాడుకు నేందుకు పార్టీపెట్టి పోరాడాలని నిర్ణయించిన జగన్ తన వ్యూహంలో భాగంగా చెల్లిని రంగంలోకి దింపారు. ఇప్పుడు తల్లిని కూడా ఫుల్‌టైమ్ తెలంగాణకు పంపారు. తల్లీకూతుళ్లే కలసి వైఎస్ లెగసీని పుచ్చుకుని కొన్ని సీట్లయినా తెలంగాణలో సాధిస్తే బేరం ఆడే స్టేజి ఉంటుందని భావిస్తున్నారు. అంతా అనుకున్నట్లు తల్లిని,చెల్లిని దూరంచేస్తున్నారన్నది కేవలం బయటకు కనిపించే ప్రచారం తప్ప మరోటికాదు. తెలంగాణ లోనూ రాజకీయంగా బలపడాలన్న జగన్ ఎత్తుగడలో భాగంగానే వ్యవహారాలు నడిపిస్తున్నారు. రెండు రోజులపాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరుగుతున్నాయి. ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న మొదటి సమావేశాలు ఇవి. గత మూడు సంవత్సరాల పాలనలో తమ విధానాలను పరిశీలించుకొని సరిదిద్దుకోడానికి ఇదొక అవకాశం. కానీ వారి ఎజెండా చూస్తే ఆ దిశగా ఆత్మపరిశీలన జరిగేట్లు కనిపించడంలేదు. దిగువ స్థాయి ప్లీనరీ సమావేశాల్లో వ్యక్తమైన అభిప్రాయాలనైనా పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ప్లీనరీలో తమ విధానాలపై పునరాలోచనకు పూనుకుంటుందని అంతా భావించారు. కానీ అలాంటి అవకాశం కానరాలేదు. వైఎస్సార్‌సిపి 2019 ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. నాడు అధికారంలో ఉన్న తెలుగుదేశంపై ప్రజల్లో వ్యతిరేకత, జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్ర సందర్భంగా చేసిన వాగ్దానాలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్ర బిజెపి చేసిన విద్రోహంపై పోరాడతారన్న విశ్వాసం ప్రకటించడంతో విజయానికి కారణమయ్యాయి. అధికారం చేపట్టాక నవరత్నాల పేరుతో దశలవారీ ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో వైఎస్సార్‌సిపి పట్ల సానుకూల వాతావరణాన్ని సృష్టించాయి. అయితే అభివృద్ధి పక్కకుపోయింది. కనీసం రోడ్ల గుంతలు కూడా పూడ్చలేని దుస్తితి ఏర్పడింది. మూడేళ్లయినా పోలవరం అతీగతీ లేదు. అది ఎప్పటిక పూర్తి చేస్తారో చెప్పకుండా దానికి చంద్రబాబే కారణమన్నరీతిలో విమర్శలుచేయడం ద్వారా తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటున్నారు. ఇకపోతే క్రమంగా సంక్షేమ పథకాలపై వివిధ రూపాల్లో కోత, ఉద్యోగ, ఉపాధ్యాయులు, మధ్యతరగతి ప్రజలకిచ్చిన పిఆర్‌సి, సిపిఎస్ వంటి వాగ్దానాలు అమలు చేయకపోవడంతో ఆయా తరగతుల్లో ఆందోళన మొదలయ్యింది. విద్యుత్, ఆర్టీసీ ఛార్జీల మోతతో ప్రజల్లో అసంతృప్తి పెరు గుతూ వచ్చింది. వైఎస్సార్‌సిపిని బలపరుస్తున్న ప్రజల్లోనూ అసంతృప్తి మొదలైంది. వారి కార్యకర్తల్లోనూ వివిధ రూపాల్లోనూ ఇది వ్యక్తమవుతున్నది. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడానికి వికేంద్రీకరణ పేరుతో చేరువగా పెట్టిన సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు ప్రజల్లో అనేక ఆశల్ని కల్పించాయి. సంక్షేమానికి బాసటగా ఉంటాయనుకున్న ఈ వ్యవస్థలు ప్రజల్లో ప్రతికూల అభిప్రాయాలు ఏర్పడుతున్నాయి. మారుతున్న ఈ పరిస్థితిని వైఎస్సార్‌సిపి గుర్తించినట్లుగానీ, గమనంలోకి తీసుకున్నట్లు గానీ లేదు. విన్నాను, కన్నాను.. ప్రజలతోనే వుంటానంటూ వాగ్దానం చేశారు. మాట తప్పను, మడమ తిప్పను అన్నారు. మూడేళ్ల లోనే మడమ తిప్పడం మొదలైంది. 2019 ఎన్నికల నాటికి రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు ఎజెండా ప్రముఖంగా ముందుకొచ్చింది. తెలుగుదేశం ఈ కారణంచేతనే బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎ కూటమి నుండి బయటకు వచ్చింది. 25 మంది ఎంపీలను గెలిపిస్తే తాను ఢిల్లీ నుండి ప్రత్యేక హోదా సాధించుకొస్తానని జగన్‌మోహన్‌రెడ్డి పదే పదే ప్రకటించారు. కానీ ఎన్నికలై అధికారం చేపట్టిన కొద్ది రోజులకే బిజెపి సొంతంగా అధికారంలోకి వచ్చినందున ప్రత్యేక హోదాపై పోరాడి సాధించ లేమని, మెల్లగా అడుక్కుందామంటూ జగన్ ఆదిలోనే మాట తప్పారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కేంద్రంతో రాజీ, లాలూచీ తప్ప రాష్ట్రానికి రావాల్సిన ఏ హక్కుపైనా వైఎస్సార్‌సిపి ప్రభుత్వం పోరాడ లేదు. కనీసం గట్టిగా నిలదీసిన సందర్భం కూడా లేదు. వ్యవసాయ చట్టాల నుండి రాష్ట్రపతి ఎన్నికల వరకు బిజెపిని బేషరతుగా బలపరుస్తూ వస్తోంది. ఈ లొంగుబాటు వైఖరితో రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని అన్ని పక్షాలను ఏకతాటి పైకి నడిపించి కేంద్రంపై పోరాడి ప్రత్యేకహోదా సాధించా ల్సిన ప్రభుత్వం అందుకు చొరవ చూపాల్సిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెన్ను చూపటం రాష్ట్ర ప్రజలను ఆశాభంగానికి గురిచేసింది. అలాగే మూడేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా అప్రతిష్ట మూటగట్టుకున్నారు. అమరావతిని అటకెక్కించారు. మూడు రాజధానులంటూ ప్రజలనుముప్పు తిప్పలు పెడుతున్నారు. ఏదిరాజధానో కాదో చెప్పడం లేదు. కనీసం తాను కోరుకున్న విశాఖనయినా రాజధాని చేసివున్నా బాగుండేదని ప్రజల్లో అభిప్రాయం వచ్చింది. ఇన్ని వైఫల్యాల్లో 2024 తర్వాత కూడా అధికారం తమదేననీ భరోసాగా తిరుగుతూ అధికార దుర్వినియోగానికి, అరాచకాలకు పాల్పడిన అధికార పార్టీ ప్లీనరీలో కూడా నిజాలు చెప్పివుంటే బాగుండేది. ఇప్పుడు ముఖ్యమంత్రి ఆదేశాలతో 'గడప గడపకు' కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు నియోజకవర్గ, జిల్లా స్థాయి ప్లీనరీలు నిర్వహించడంతో క్షేత్ర స్థాయిలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికార పార్టీ ముఖ్యులకు తెలిసి వచ్చింది. నవరత్నాల పేరిట అప్పులు చేసి డబ్బులు పంచుతూ ఉండటంతో ప్రజలు తమతోనే ఉంటారని మంత్రులు, శాసనసభ్యులు నమ్మారు. ఇక జగన్మోహన్‌రెడ్డి అయితే తన గ్రాఫ్‌కు తిరుగులేదని, వచ్చే ఎన్నికల్లో 175 సీట్లకు 175 సీట్లూ వచ్చినా ఆశ్చర్యపోవాల్సింది ఏమీ లేదని చెప్పుకొన్నారు. కానీ నిజాలు వేరుగా ఉన్నాయి. వాటిని గుర్తించే స్థితిలో పార్టీ నాయకత్వం లేదు. మొత్తంగా ప్లీనరీ ద్వారా ప్రజలకు సందేశం అన్నది లేకుండా పోయింది.

పృథ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# రాష్ట్రవ్యాప్తంగా భారీగా కురుస్తున్న వానలు

- నిండుకుండల్లా పలు జలాశయాలు
- పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు
- ఉప్పొంగుతున్న ప్రాణహిత నది
- మూసీనది మూడు గేట్లు ఎత్తివేత



**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** రాష్ట్రమంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులూ వంకలు పొంగుతున్నాయి. పలుచోట్ల జనజీవనం అతలాకుతలమవుతున్నది. ప్రాణహిత నది పొంగి ప్రవహిస్తుండ డంతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీకి 97 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. దీంతో 35 గేట్లను ఎత్తి 93 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. అలాగే తుపాకుల గూడెం (సమ్మక్క) బ్యారేజీ, శ్రీరాంసాగర్, కుమ్రంభీం ప్రాజెక్ట్, వట్టివాగు ప్రాజెక్ట్ , కడెం ప్రాజెక్ట్ తదితర ప్రాజెక్టులకు ఇన్ ఫ్లో వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరిగింది. దీంతో రాష్ట్రంలో చెరువులు, వాగులు, నిండుకుండల మారాయి. ఇక కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరిగింది. దీంతో ప్రాజెక్ట్‌లోకి భారీ వరద నీరు వచ్చి చేరుతుంది. మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. మూసీ మూడు గేట్లు అడుగు మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టు ఇన్‌ఎ÷-లో 3,426 క్యూసెక్కులు కాగా, ఔట్ ఎ÷-లో 1,253 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు. ప్రస్తుత 3

# అమర్‌నాథ్ యాత్రికుల కోసం హెల్ప్‌లైన్

ఢిల్లీ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు

**న్యూఢిల్లీ, జూలై 9 (సమ సమాజం):** అమర్‌నాథ్ యాత్రలో చిక్కుకున్న తెలంగాణకు చెందిన యాత్రికుల కోసం ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రత్యేక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేసింది. ఏదైనా సహాయం అవసరమైన వారు 011 23380556, 011 23380558 ఫోన్ నంబర్లకు కాల్ చేయాలని కోరింది. మరోవైపు అమర్‌నాథ్ యాత్రలో సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షంతో అమర్‌నాథ్‌లో భారీ వరదలు సంభవించాయి. వేలాది మంది ఈ వరదల్లో చిక్కుకుని విలవిల్లాడారు. ఇప్పటివరకు 15వేల మందిని రక్షించగా..16 మంది మృతి చెందారు. 40మంది ఆచూకీ లభ్యం కాలేదు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఆర్మీ, ఐటీబీపీ బృందాలతో పాటు స్థానిక పోలీసులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

# కొడుకును సిఎం చేసేందుకే కెసిఆర్ తాపత్రయం

కేంద్రంపై విమర్శలు అందులో భాగమే

కెసిఆర్ అబద్ధాలను ప్రజలను నమ్మరన్న లక్ష్మణ్



**న్యూఢిల్లీ, జూలై 9 (సమ సమాజం):** కేంద్ర ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టారని, వాటికి వేరే పేర్లు పెట్టుకొని ప్రజలను మోసం చేశారని సీఎం కేసీఆర్ పై బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఆరోపించారు. తన కొడుకు 3

## కెసిఆర్ చర్యలతో ఆలయాలు, చెరువులకు మహర్దశ

కాకతీయుల ఉనికిని తెలిపే విధంగా కాకతీయ వైభవ సప్తాహం

గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, జూలై 9 (సమ సమాజం):** కేసీఆర్ పాలనలో పురాతన ఆలయాలు, చెరువులకు పూర్వ వైభవం తీసుకొచ్చారని స్పష్టం రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ చేశారు. కాకతీయుల ఉనికి, పరిపాలనను ప్రజలకు తెలిపే విధంగా కాకతీయ వైభవ సప్తాహంను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.కాకతీయ శిల్పకళా నైపుణ్యానికి, దర్పణానికి ఎన్నో ఆలయాలు అద్భుతంగా ఆవిష్కృతమయ్యాయని చెప్పారు. కాకతీయ పాలనలో చెరువుల నిర్మాణానికి అద్భుతమైన ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని వినియోగించారు. కాలనుక్రమంలో కొందరి నిర్లక్ష్యం కారణంగా పురాతన ఆలయాలు, 3

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రికొప్పుల



హైదరాబాద్,జూలై9(ఆర్ఎన్ఎ): బక్రీద్ సందర్భంగా ముస్లింలకు సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ సుపరిపాలనలో మైనారిటీలు, అన్ని వర్గాలు ఎలాంటి అభద్రతకు లోనుకాకుండా సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవిస్తున్నారని మంత్రి కొప్పుల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం 204 గురుకుల పాఠశాలల ద్వారా మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నదని గుర్తు చేశారు. రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడంతో పాటు పేదలకు కానుకలు సైతం అందిస్తున్నదన్నారు. విదేశాల్లో ఉన్నత విద్య చదివేందుకు ఆసక్తి చూపే యువతకు రూ.20లక్షల వరకు సహాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం షాది ముభారక్ పథకం ద్వారా రూ.1,1116 ఆర్థిక సహాయం అందిస్తున్నా మన్నారు. దీంతో బాల్య వివాహాలు తగ్గుముఖం పట్టాయని, ఆడపిల్లలు సైతం ఉన్నత విద్యావంతుల వుతున్నారన్నారు. బక్రీద్ పండగను కుటుంబీకులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.






# వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం

జిల్లాల్లో మలేరియా,డెంగ్యూల ప్రభావం

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న వైద్యారోగ్యశాఖ

**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, కరోనా నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, భౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలోనియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాదితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి డయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్నమవుతోంది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలకు సిబ్బంది కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వర్షాకాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి కత్తిమీద సాములా మారింది.

# రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

అధికారులను అప్రమత్తం చేసిన సిఎం కెసిఆర్ ● 11న నిర్వహించనున్న రెవెన్యూ సదస్సు వాయిదా



**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సంబంధిత ప్రభుత్వ శాఖల యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని సీఎం కేసీఆర్ సీఎస్ సోమేశ్ కుమార్‌ను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లతో సహా సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని అన్నారు. వరద ముంపు ప్రాంతాల ల్లోని అధికారులను, ఎన్డీఆర్ ఎఫ్, రెస్క్యూ టీం లను అప్రమత్తం చేయాలన్నారు. మహారాష్ట్రతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ అలర్ట్ ఉన్న నేపథ్యంలో తాను పరిస్థితులను ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూంటానని తెలిపారు. అటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రజలకు సీఎం విజ్ఞప్తి చేశారు. గోదావరి ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో భారీ ఎత్తున వరదలు వస్తున్నాయని ఈ నేపథ్యంలో, ఇరిగేషన్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ఇరిగేషన్ శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ఈనెల 11న ప్రగతి భవన్‌లో నిర్వహించతలపెట్టిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ల 'రెవిన్యూ సదస్సుల అవగాహన' సమావేశంతో పాటు.., 15 వ తేదీనుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించతలపెట్టిన 'రెవిన్యూ సదస్సులను' మరో తేదీకి వాయిదా వేస్తున్నట్టు సీఎం తెలిపారు.వాతావరణ పరిస్థితులు చక్కదిద్దుకున్న తర్వాత మరో తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

# దాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ కార్యకర్త కావలి అంజనేయులుని ఆదుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

- సకాలంలో స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
- తక్షణ సహాయం కింద లక్ష రూ॥ ఆర్థిక సహాయం
- ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుకున్న కుటుంబికులు

**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** చండూరు మండలం ఉడుతలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి అంజనేయులు బైక్‌పై వెళుతుండగా చండూర్ పట్టణ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. ముందుగా చికిత్స నిమిత్తం నల్లగొండ ఆస్పత్రికి తీసుకుపోగా ఆరోగ్యం విషమించడంతో హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాస్పిటల్‌ను సందర్శించి కావలి అంజనేయులును పరామర్శించి, తక్షణ సహాయం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం ఆస్పత్రి ఖర్చులకు భాదిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా సదరు కుటుంబం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అపోలో ఆస్పత్రికి వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కోమటిరెడ్డి

# నిల్వ ఉన్న బియ్యం నాణ్యత పరిశీలించండి

అధికారులకు మంత్రి గంగుల ఆదేశాలు



**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** తెలంగాణలో సివిల్ సప్లైస్ ఉన్నతాధికారులు విద్యాలయాలకు అందిస్తున్న బియ్యంపై పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ నిర్దిష్ట ఆదేశాలు జారీచేసారు. విద్యాలయాలు, గురుకులాలు ప్రారంభం కాబోతున్ననేపథ్యంలో గత మూడు నెలలుగా నిల్వ ఉన్న బియ్యం(సతిఇ॥) నాణ్యతను సివిల్ సప్లైస్ జేసీ, డీఎం, విద్యాశాఖకు చెందిన ఎంఈవోలు, ప్రిన్సిపాళ్లు, హెచ్ఎంలతో కలిసి పరీక్షించాలని ఆదేశించారు, తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న విద్యాలయాల్లో ఈ తనిఖీలు చేపట్టాలన్నారు, ఎక్కడైనా బియ్యం నాణ్యత సరిగా లేకపోతే వెంటనే వాటిని పాతబియ్యంతో మార్చి వేయాలని ఆదేశించారు. ఈ విధుల్లో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# హిమాచల్‌లో వరదకు కొట్టుకు పోయిన భవనం

ప్రజలను ముందే ఖాళీ చేయించడంతో తప్పిన ముప్పు

**సిమ్లా, జూలై 9 (సమ సమాజం):** భారీ వర్షాల కారణంగా ఉత్తరాది రాష్ట్రాలు అల్లాడిపోతున్నాయి. వరదల కారణంగా రవాణా మార్గాలు వరదలో మునిగిపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. వరదల్లో ఇళ్లు మునిగిపోతుండటంతో పెద్ద ఎత్తున ప్రజలు నిరాశ్రయులవుతున్నారు. తాజాగా సిమ్లాలోని చొపాల్ పట్టణంలో ఓ నాలుగు అంతస్తుల బిల్డింగ్ వరదల్లో కొట్టుకుపోయింది. అయితే అంతకు ముందే అధికారులు ఈ బిల్డింగ్ ను ఖాళీ చేయించారు.

# కష్టాల కొలిమిలో కౌలు రైతులు

(మొదటి పేజీ తరువాయి..) పుస్తకాల్లో పట్టాదారు పేరు మినహా ఇతర కాలం ఎక్కడా లేదు. దీంతో కౌలు రైతులకు శాశ్వతంగా అడ్డుకట్టపడింది. పెరుగుతున్న పెట్టుబడులురోజురోజుకూ పంట పెట్టుబడులు పెరుగుతున్నాయి. సొంత భూములు లేక కౌలుపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రభుత్వం గుర్తించడం లేదు. పంటసాగు పెట్టుబడి కోసం ప్రభుత్వం నుంచి సహకారం అందక, పండించిన పంట అధికారికంగా అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. భూ యజమానులకు మాత్రంముందుగానే చేతికి అందుతోంది. కష్టపడి పనిచేసే రైతులకు ఎక్కడా సహాయం అందడం లేదు. వ్యవసాయమే తప్ప ఇతర పని చేయలేని కౌలు రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంట తీసుకున్న అప్పులు, వాటి వడ్డీకే సరిపోతోంది. కౌలు డబ్బులు కాకుండా రైతు కుటుంబ సభ్యుల కష్టం పోనూ ఎరువులు, విత్తనాలకు అధికంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. ఈ వానాకాలం సీజన్‌లో అయినా కౌలు రైతులను గుర్తించి అర్హత కార్డులు ఇచ్చి ప్రభుత్వం బ్యాంకు రుణాలు అందించేలా చూడాలని కౌలు రైతులు కోరుతున్నారు. అమ్ముకోవడానికి సైతం తిప్పలుకౌలు రైతులకు పంట అమ్ముకోవడానికీ తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వం ప్రతీ సీజన్‌లో ఏ రైతు ఎంత విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగు చేస్తున్నారు. అనే వివరాలను వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. అధికారులు సైతం పట్టా పాసు పుస్తకం ఉన్న రైతుల వివరాలను మాత్రమే ఆన్‌లైన్ చేస్తున్నారు. తమకు రైతుబంధు సాయం ఎక్కడ రాదో అన్న భయంతో పంట సాగు చేయకుండా పట్టా పాసు పుస్తకం ఉన్న భూ యజమానులు సైతం కౌలు రైతు పంటను తమపేరున నమోదు చేసుకుంటున్నారు. వివరాలు అన్ని భూ యజమాని పేరిట ఉండడంతో కౌలు రైతు పండించిన పంట విక్రయించే సమయానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కౌలు రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలు, సీసీఐ కేంద్రాల వద్ద విక్రయించేటప్పుడు భూయజమాని వివరాలు ముందస్తుగా ఉండడంతో వారి ఖాతాల్లో పంట విక్రయానికి సంబంధించి సొమ్ము జమ అవుతోంది. తిరిగి వారి ఖాతాల్లో నుంచి తీసుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. దీంతో కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టం జరిగినా పరిహారం సైతం కౌలుకు ఇచ్చిన భూ యజమానికే వర్తిస్తుందని కౌలు రైతులు చెబుతున్నారు.

# గిరిజన బతుకుల్లో మట్టికొట్టడానికా సిఎం అయ్యింది

(మొదటి పేజీ తరువాయి..) గుంజుకుని అమ్ముకునే బ్రోకర్ పని చేస్తుండని ఈటల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గిరిజనులపై దుర్మార్గమైన రీతిలో దాడులు చేస్తున్నారని..దీనిని వెంటనే ఆపాలన్నారు. గిరిజనుల జోలికి వెళ్తే చూస్తూ ఊరుకోమని ఈటల స్పష్టం చేశారు. కేసీఆర్ చెప్పే మాటలకు చేసే పనులకు సంబంధం ఉందా అని ఆయన ప్రశ్నించారు. గిరిజన బిడ్డను బీజేపీ దేశ అత్యున్నత పదవికి ఎంపిక చేస్తే..రాష్ట్రంలో మాత్రం గిరిజనులపై దాడులు చేస్తున్నారని ఈటల మండిపడ్డారు.

# అమర్‌నాథ వద్ద ముమ్మరంగా సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి..) గల్లంతయ్యారని తెలిపారు. జమ్మూకశ్మీర్ లో భారీ వర్షాలు కొనసాగుతున్నాయని..కొండచరియలు విరిగిపడలేదన్నారు. నాలుగు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, ఆర్మీ, ఎస్‌డీఆర్ఎఫ్, సీఆర్ పీఎఫ్ బలగాలు రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్నాయన్నారు. దక్షిణ కాశ్మీర్‌లోని అమర్‌నాథ్ యాత్ర జూన్ 30న ప్రారంభమైంది. భక్తులతో అమర్‌నాథ్ గుహ దగ్గరి బేస్ క్యాంప్ కిక్కిరిసి ఉంది. వందలాది మంది అక్కడ టెంట్లు వేసుకుని సేద తీరుతున్నారు. శుక్రవారం సాయంత్రం 5.30 సమయంలో ఆకాశానికి చిల్లుపడినట్లుగా అమర్‌నాథ్ గుహ ఎగువ ప్రాంతంలో కుంభవృష్టి కురిసిందని ఐఎండీ తెలిపింది. బేస్ క్యాంప్ దగ్గర కూడా భారీ వాన పడింది. దీంతో కొద్దిసేపట్లోనే గుహపై నుంచి, పక్క నుం చి బురద, రాళ్లతో కూడిన వరద పోటెత్తింది. టెంట్లపైకి రావడం, అందులోని వాళ్లు పదుల సంఖ్యలో కొట్టుకుపోవడం క్షణాల్లో జరిగిపోయింది. 25కు పైగా టెంట్లు, 3కమ్యూనిటీ కిచెన్లు దెబ్బతిన్నాయని ఆఫీసర్లు చెప్పారు. పలు మృతదేహాలను రికవరీ చేశారు. 'ఆకస్మిక వరదలకు కొన్ని లాంగర్లు (కమ్యూనిటీ కిచెన్), టెంట్లు కొట్టుకుపోయాయి. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ఎయిర్‌లిఫ్ట్ చేస్తున్నం. పరిస్థితి అదుపులోనే ఉందని కాశ్మీర్ ఐజీ విజయ్ కుమార్ తెలిపారు. దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లోని మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు జూన్ 30 నుంచి అమర్ నాథ్ యాత్ర ప్రారంభమైంది. విడతల వారీగా నిత్యం వేలాది మంది భక్తులు ఈ యాత్రకు బయల్దేరతారు. అయితే శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసి.. వరద పోటెత్తింది. క్షణాల్లోనే కొండల పై నుంచి భారీగా వరద ముంచెత్తింది. పెద్ద పెద్ద రాళ్లు, బురద కొట్టుకొచ్చాయి. దీంతో యాత్రికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణ భయంతో పరుగులు తీయడంతో.. తొక్కిసలాట జరిగింది. అనేక మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. దీంతో అమర్ నాథ్ యాత్రను తాత్కాలికంగా.. నిలిపివేశారు. వరదల వల్ల ఇబ్బందులు పడకుండా జమ్ముకశ్మీర్ అధికార యంత్రాంగం ప్రత్యేక సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. శ్రీ అమర్ నాథ్ క్షేత్రం బోర్డుతో కలిసి విపత్తుకు సంబంధించిన సమాచారం అందించేందుకు 4 హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. వాతావరణం బాగోలేదని మూడ్రోజుల క్రితం యాత్రను నిలిపివేశారు. వాతావరణం మెరుగుపడటంతో.. ఒక్క రోజులోనే యాత్ర తిరిగి ప్రారంభించారు. జమ్ము-కశ్మీర్ పరిధిలోని హెల్త్ సిబ్బందికి లీవ్స్ క్యాన్సిల్ చేశారు. సెలవుల్లో ఉన్నా.... వెంటనే డ్యూటీల్లో చేరాలని... అందరూ ఆఫీసర్లు ఫోన్లలో అందుబాటులో ఉండాలని చెప్పారు అధికారులు. జనం ఆశీర్వాదంతో ప్రమాదం నుంచి బయటపడ్డానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ప్రమాదం జరిగిన ఘటనా స్థలానికి కేవలం ఒక్క కిలోమీటర్ దూరంలో మాత్రమే ఉన్నామని చెప్పారు. చూస్తుండగానే వరదతో టెంట్లు అన్నీ కొట్టుకుపోయాయన్నారు. తన జీవితంలో అలాంటి వరద చూడలేదన్నారు. జనాన్ని సైన్యం రెస్క్యూ చేసిందన్నారు. ప్రాణహాని తక్కువ ఉందంటే జవాన్లు చేసిన సహాయ చర్యలే అన్నారు. రెండు రోజుల ముందే యాత్రకు వెళ్లాం. ఆన్‌లైన్‌లో హెలికాప్టర్ సర్వీసులు బుక్ చేశాం. గురువారం హెలికాప్టర్‌లో అమర్‌నాథ్‌కు చేరుకున్నాం. శుక్రవారం మాకంటే ముందు 10 వేల మంది దర్శనం చేసుకున్నారు. దర్శనానికి మాకు 3, 4 గంటలు పట్టింది. అప్పటికే అక్కడ వాతావరణం మారిపోయింది. దీంతో చాపర్ ఎక్కలేదు. గుర్రాల సాయంతో అక్కడి నుంచి బయల్దేరాం. అమర్‌నాథ్ గుహ దాటి ఒక కిలోమీటర్ దూరం వెళ్లాం. భారీ వర్షం కురవడం, వరద రావడంతో టెంట్లలో ఉన్న 20 - 30 మంది తన కండ్ల ఎదుటే కొట్టుకుపోయారని ఎమ్మెల్యే అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా భారీగా కురుస్తున్న వానలు

(మొదటి పేజీ తరువాయి..) నీటిమట్టం 641.10 అడుగులు. మూసీ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 3.47 టీఎంసీలుగా ఉంది. శుక్రవారం కూడా ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తారు. ఒక్కో గేటును ఫీటు మేర ఎత్తి 1800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు ప్రాజెక్టు డీఈ చంద్రశేఖర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం రాత్రి మొదలైన వర్షం శుక్రవారం రాత్రి వరకు వదలకుండా కురిసింది. రాత్రింబవళ్లు విడవకుండా వర్షం పడుతుండడంతో ప్రజా జీవనానికి అంతరాయం ఏర్పడింది. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలంలో అధికంగా 19 సెంటీమీటర్లు, ఖమ్మంజిల్లా కూసుమంచి మండలంలో 14 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాల వల్ల చాలా జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లను వరద ముంచెత్తడంతో వందలాది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నల్గొండ జిల్లాలో గోడ కూలి తల్లీకూతుళ్లు చనిపోగా.. వేర్వేరు చోట్ల వరదలో కొట్టుకపోయి ముగ్గురు గల్లంతయ్యారు. పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లలోకి వాన నీళ్లు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆసిఫాబాద్, సిద్దిపేట, నిర్మల్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, జనగామ, భూపాలపల్లి, ములుగు తదితర జిల్లాల్లో తెరిపి లేకుండా ముసురు పడుతున్నది. మహబూబాబాద్ జిల్లాలో ఆకేరు, పాలేరు వాగులు పొంగిపొర్లుతున్నాయి. మున్నేరు వాగు ఉధృతి పెరగడంతో డోర్నకల్ నుంచి గార్ల మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. సూర్యాపేట జిల్లాలో భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు నిండి అలుగులు పోస్తున్నాయి. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నర్సింహులగూడెం గండ్లచెరువు అలుగు పారడంతో పాలేరు రిజర్వాయర్ లోకి నీరు చేరుతున్నది. సంగెం బందం చెరువు అలుగు పోస్తుండడంతో కోదూరు, తుంగతుర్తి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కామేపల్లి మండలంలోని లింగాల, డోర్నకల్ రూట్‌లో బండిపాడు దగ్గర బుగ్గవాగు పొంగి ప్రవహిస్తుండడంతో ఖమ్మం, మహబూబాబాద్ మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సూర్యాపేట పట్టణంలో మానసనగర్, స్నేహనగర్ తదితర ప్రాంతాల్లో ఇండ్లలోకి వరద నీరు చేరింది. మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాలతో మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతాల్లో సహాయ చర్యలు ప్రారంభించారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బిల్డింగ్ గోడ కూలిపోయింది. మహబూబ్?నగర్? జిల్లా మహమ్మదాబాద్ మండలం చిన్నాయ పల్లిలో వర్షానికి చెంచు మొగులమ్మ ఇల్లు కుప్ప కూలింది. జగిత్యాలలోని ఇందిరానగర్‌లో అల్లకుంట రాములు ఇల్లు కూలిపోయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీలో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వానలతో ఇల్లందు కొత్తగూడెం మణుగూరు ఏరియాలోని ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దాదాపు 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలం దిందా వాగు శుక్రవారం సాయంత్రం ఉప్పొంగడంతో స్టూడెంట్లు అవస్థలు పడ్డారు. ఉదయం స్కూల్ కు వెళ్లే టైమ్‌లో మామూలుగా ఉన్న వాగు మధ్యాహ్నం పిల్లలు ఇంటికి వచ్చే సమయానికి ఉప్పొంగి ప్రవహించింది. దీంతో పేరెంట్స్ వాగు దాటి వెళ్లి తమ పిల్లలను ఎత్తుకొని వచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కోడిపుంజులవాగులో చేపల వేటకు వెళ్లి శంకర్‌అనే వ్యక్తి గల్లంతయ్యాడు. దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామస్థులు గుబ్బలమంగి ప్రాజెక్టు వద్ద చేపల వేటకు వెళ్లగా ఏనిక దుర్గమ్మ(55) అనే వృద్ధురాలు వాగులో కొట్టుకుపోయింది. భద్రాచలం డివిజన్‌కు సరిహద్దున ఉన్న చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా సీల్‌గాల్‌గ్రామ అడవుల్లో కూంబింగ్‌కు వెళ్లిన సూరజ్ అనే జవాన్ ప్రవాహంలో కొట్టుకుపోయాడు.

# కొడుకును సిఎం చేసేందుకే కెసిఆర్ తాపత్రయం

(మొదటి పేజీ తరువాయి..) కేటీఆర్ ను సీఎం చేయడానికి కేసీఆర్ కేంద్రంపై విమర్శలకు పాల్పడుతున్నారని, కేసీఆర్ చెప్పే అబద్దాలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎంపీ లక్ష్మణ్ శనివారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. అనంతరం ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ... తనకు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు జేపీ నడ్డాకు ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల గురించి చర్చించామన్న ఆయన... రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని నడ్డా సూచించారని తెలిపారు. కేంద్ర పథకాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. కుటుంబ పాలనలో రాష్ట్ర ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రం అప్పుల పాలయ్యిందని, కనీసం జీతాలకు కూడా నిధులు లేవని చెప్పారు. బీజేపీ కార్యకర్తలపై టీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతూ అక్రమంగా కేసులు పెడుతున్నారన్న ఆయన... టీఆర్ఎస్ దాడులను తిప్పి కొడుతామని చెప్పారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రంలోని సమస్యల గురించి ప్రస్తావిస్తానని తెలిపారు. రాష్ట్రాన్ని కేసీఆర్ ఓ నియంతలా పాలిస్తున్నారని, ఆయన పాలనకు చరమగీతం పాడుతామని లక్ష్మణ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ను ఓడించి రాష్ట్రంలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ఎంపీ లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

## కెసిఆర్ చర్యలతో ఆలయాలు, చెరువులకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి..) చెరువులు కనుమరుగయ్యాయని పేర్కొన్నారు. కేసముద్రం మండలం ఇనుగుర్తి గ్రామంలోని కాకతీయ రాజులు నిర్మించిన ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మంత్రి సత్యవతి రాథోడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో మంత్రి సత్యవతి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడుతూ.. కాకతీయుల స్ఫూర్తితో సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయ పేరుతో చెరువులను అద్భుతంగా తీర్చిదిద్ది వ్యవసాయానికి పెద్ద పీట వేశారని చెప్పారు. కేసీఆర్ వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్ల చెరువులు ఎండాకాలం సైతం నిండుకుండను తలపిస్తున్నాయన్నారు. ఇనుగుర్తి గ్రామనికి, మండలంగా శుభవార్త త్వరలోనే రాబోతుందని మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, కేసముద్రం మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ, ఎంపీపీ చంద్రమోహన్, జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్ బిక్షపతి, టీఆర్ఎస్ నాయకులు వద్దిరాజు కిషన్, యాకుబ్ రెడ్డి, రాహుల్ నాయుడు, ఆర్డీవో కొమురయ్య ఇతర అధికారులు ప్రజా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మీ రక్షణనే మా బాధ్యత

దోమ ఎస్ ఐ ఎన్. విశ్వజన్.



**దోమ, జూలై 9 (సమ సమాజం):** వికారాబాద్ జిల్లా దోమ మండల ప్రజలకు రెండు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ విశ్వజన్ విజ్ఞప్తి చేశారు. రెండు రోజులుగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కాబట్టి ప్రజలందరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించలని ఆయన పేర్కొన్నారు. వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను, గోడలను తాకరాదు, వాటికి కరెంట్ షాక్ వచ్చి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. ఇనుప వైర్ లపై గృహిణి లు బట్టలు ఆరవేయరాదు కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంటుంది. ఇంటి పై కప్పుగా వేసిన ఇనుప రేకులను తాకరాదు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ,మట్టీ గోడలు తో ఉన్న ఇళ్ళలో నివాసం ఉండకండి,అవి ఊహించని విధంగా కూలిపోయి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. రైతులు మీ వ్యవసాయ బావుల వద్ద ,బోర్ ల వద్ద కరెంట్ పెట్టె ముందు తడిసిన స్టార్టర్ బాక్స్ లను, ఫ్యూజ్ బాక్స్ లను చేతులతో ముట్టుకోరాదు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు. చిన్నపిల్లలు మరియు ఈత రానివారు ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువు లోకి ఈత కు గాని లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. తల్లిదండ్రులు పిల్లలను బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి , అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా ,నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. వరదల వలన డ్రైనేజి కాలువల మ్యాన్ హెూల్స్ వాటికవే తెరువబడి ఉంటాయి కావున జాగ్రత్త గా ప్రయాణించగలరు. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయకండి.ప్రజలందరూ ఈ వర్షా కాలం లో జాగ్రత్తలు పాటిస్తూ వరదల పట్ల అప్రమత్తంగా ఉంటూ విష వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తగా మరియు ఆరోగ్యం గా ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 100కి ఫోన్ చేయలని ఎస్ ఐ విశ్వజన్ తెలిపారు.

# చెప్పులు కుట్టుకునే రామస్వామి చేతుల మీదుగా ఏబీవీపీ జండా ఆవిష్కరణ



**మెదక్, జూలై 9 (సమ సమాజం):** ఉమ్మడి మెదక్ జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 74వ ఆవిర్భవ దినోత్సవాని మెదక్ నియోజకవర్గం పరధి నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా ఎబివిపి జెండా ఆవిష్కరణను శనివారం నిజాంపేటలోని చెప్పులు కుట్టుకునే వ్యక్తి రామస్వామి చేతుల మీదుగా ఎబివిపి జెండా ఆవిష్కరించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై, పోలీస్ సిబ్బందికి చెట్ల మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు ప్రశాంత్ మాట్లాడుతూ.. ఏబీవీపీ జాతీయ పునర్నిర్మాణమైన లక్ష్యంగా సామాన్యుని కూడా ఉన్నత స్థాయికి ఎదగాలనే అకాంక్షతో దేశంలో అందరికీ కూడు, గూడు, బట్ట, విద్య, వైద్యం అందాలనే ఉద్దేశంతో జాతీయవాదం వైపు నడిపిస్తున్న ఏకైక విద్యార్థి ఆర్గనైజేషన్ ఏబీవీపీ అన్నారు. 1949 జూలై 9న వలం నలుగురుతో ప్రారంభమైన అఖిల్ పార్టీ విద్యార్థి పరిషత్ నేడు 40 లక్షల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి ఆర్గనైజేషన్ గా ఎదిగిందన్నారు. అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటామని అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ ఇంత పెద్ద ఆర్గనైజేషన్ గా ఎదగడానికి జాతీయవాద సిద్ధాంతాన్ని అవలంబిస్తూ దేశభక్తి ప్రాణంగా - జాతీయత ఊపిరిగా పనిచేస్తుందని వారు అన్నారు. జ్ఞానం శీలం ఏకత అనే నినాదంతో, వ్యక్తి నిర్మాణం తోనే జాతీయ పునర్ నిర్మాణం జరుగుతుందని భావించి విద్యార్థులలో జాతీయ భావ సిద్ధాంతాన్ని ఇవ్వడింపజేయడంలో పెద్ద భూమికను పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వినయ్, అజయ్, అరవింద్. అరుణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, జూలై 9 (సమ సమాజం):** ముస్లిం సోదర సోదరీమణులకు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారు బక్రీద్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం గారి మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని మతాలకు సమానంగా చూస్తూ, సర్వమత పండుగలు వైభవంగా జరుపుకునేలా చూస్తున్నారని అన్నారు.

# 12న హైదరాబాద్‌కు ద్రౌపది ముర్ము

అదేరోజు ఎపిలోనూ పర్యటన



**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** ఎన్‌డీఏ రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ము ఈ నెల 12న హైదరాబాద్‌కు రానున్నారు. భాజపాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో పరిచయ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు బేగంపేట విమానాశ్రయంలో భాజపా నాయకులు ఆమెకు స్వాగతం పలుకుతారు. అనంతరం భాజపాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో పరిచయ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత తెలంగాణ మేధావులతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె పాల్గొంటారు. ఇప్పటికే పలు రాష్ట్రాలకు వెళుతున్న ఆమె శుక్రవారం ఒడిషాలో పర్యటించారు. ఎన్డీయే పార్టీల మద్దతు కోరుతూ రాష్ట్రాల పర్యటనలో ఆమె కీలకమైన నేతలతో భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగానే ఏపీకి కూడా వస్తున్నారు. ఎపిలో ఎలక్టోరల్ కాలేజీ ప్రకటన ప్రకారం 22 మంది ఎంపీలు 151 ఎంఎల్ఏల ఓట్ల విలువ సుమారు 50 వేల దాకా ఉంది. ఇదే సమయంలో ముగ్గురు ఎంపీలు 23 మంది ఎంఎల్ఏల ఓట్ల విలువ చాలా తక్కువుంది. ఈ ఎంఎల్ఏల్లో కూడా నలుగురు జారిపోయిన విషయం అందరికీ తెలిసిందే. కాబట్టి నలుగురు ఎంఎల్ఏల ఓట్లవిలువకు గండిపడినట్లయ్యింది. ఇప్పటికే ద్రౌపదికి మద్దతు ప్రకటిస్తు జగన్ ప్రకటన చేసిన విషయం అందరికీ తెలిసిందే. కాబట్టి వైసీపీ విషయంలో క్లారిటి ఉంది.ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు నుండి ఎలాంటి నిర్ణయం వినబడలేదు. టీడీపీ మద్దతు ద్రౌపదికా లేకపోతే నాన్ ఎన్డీయే పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న యశ్వంత్ సిన్హాకా అన్న విషయంలో స్పష్టత లేదు. 12వ తేదీన రాష్ట్ర పర్యటనకు వస్తున్న ద్రౌపది తన పర్యటనలో జగన్ తో పాటు మిగిలిన ప్రజాప్రతినిధులతో సమావేశం కానున్నారు. మరి ఇదే సమయంలో ఆమె చంద్రబాబుతో కూడా భేటీ అవుతారా ? అన్న విషయంలో క్లారిటీ రావాల్సుంది. ద్రౌపది పర్యటనలో టీడీపీ మద్దతు విషయంలో క్లారిటీ వచ్చేస్తుందని అనుకుంటున్నారు. నిజానికి ఓట్ల విలువ ఆధారంగా తీసుకుంటే ద్రౌపదికి టీడీపీ మద్దతిచ్చినా ఇవ్వకపోయినా ఒకటే. కాకపోతే అందరినీ కలవటమన్నది ద్రౌపది కనీస బాధ్యత. ఎందుకంటే టీడీపీ ఎన్డీయేలో కానీ లేకపోతే నాన్ ఎన్డీయే పార్టీల కూటమికి కానీ మద్దతు ఇవ్వటం లేదు. అందుకనే చంద్రబాబును ద్రౌపది కలిసే అవకాశముంది.

# జాతి పునర్నిర్మాణానికి వెన్నెముక ఏబీవీపీ



**మెదక్, జూలై 9 (సమ సమాజం):** ఉమ్మడి మెదక్ జిల్లా మెదక్ పట్టణంలో ఘనంగా ఏబీవీపీ 74వ ఆవిర్భావ దినోత్సవ 4 వేడుకలు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు ఏబీవీపీ 74 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మెదక్ పట్టణంలో స్థానిక రామదాసు చౌరస్తాలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ మెదక్ జిల్లా ప్రచార భూమేష్ జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ. అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం అని నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ నేడు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందనన్నారు. 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ నేడు అతిపెద్ద విద్యార్థి సంఘం గా ఎదిగింది అన్నారు నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతో మంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఈరోజు జాతీయ వాదాన్ని ప్రోత్సహిస్తూ నిరంతరం విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో కూడా తమ వంతు బాధ్యత నిర్వర్తించి. దేశ సమగ్రత భద్రత ఎక్కడ కూడా రాజీ పడకుండా దేశ సేవచేసే ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కమ్యూనిస్టు నక్సల్స్ లకు వారి తూటాలకు గుండెలను అడ్డుపెట్టి పోరాడిన విద్యార్థినిప్పు కనికలు ఏబీవీపీ కార్యకర్తలు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్న విద్యార్థి సంఘం అనేకమంది విద్యార్థి నాయకులను ఎన్నో ఉన్నత శిఖరాలకు అందించింది జ్ఞానం శీలం ఏకత ధ్యేయంగా విద్యార్థి పరిషత్ ప్రభావశీలంగా దేశంలో పని చేస్తుంది ఏబీవీపీ రాబోవు సంవత్సరంలో ఏడాది పొడుగునా ఆజాదిక అమృత్ మహోత్సవం లో భాగంగా ఏబీవీపీ 75 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టబోతుంది. ఆగస్టు 15న ప్రతి గ్రామంలో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న అజ్ఞాత సమరయోధులను గుర్తించి యువతకు తెలియజేసి వారిలో దేశభక్తి స్ఫూర్తిని రగిలించడం కోసం ఏబీవీపీ కృషి చేయాలని సంకల్పించింది. వ్యక్తినిర్మాణం ద్వారా జాతీయ పునామిర్మాణమే ధ్యేయంగా అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ ఈ రోజు అన్ని విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యార్థి పరిషత్ పనిచేయడంలో ముందుంది. తెలంగాణ ప్రాంతంలో వామపక్ష తీవ్రవాదం కారణంగా అప్పుడప్పుడే విశ్వవిద్యాలయాలు కాలేజీలు స్కూళ్లలో చదువుకోడానికి వస్తున్న మొదటి తరం ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులను పుస్తకాలు పెన్నులతో వారి జీవితాన్ని తీర్చిదిద్దుకునే సమయంలో వామపక్ష తీవ్రవాదులు వర్గ సంఘర్షణ సిద్ధాంతం తుపాకీ గొట్టం ద్వారా రాజాధికారం అంటూ తప్పుడు సిద్ధాంతాలను విద్యార్థుల పసి మెదడులో నూరిపోస్తూ తుపాకుల చేతబట్టి అడవుల బాట పట్టించిఅమరులైనారు అంటూ కీర్తిస్తూ, అటు కుటుంబం, ఇటు సమాజం అభివృద్ధిలో భాగస్వామ్యం కాకుండా అర్థాంతరంగా బతుకును ముగించేటట్లు చేసిన వామపక్ష సిద్ధాంతాలకు వ్యతిరేకంగా, సామాజిక సమరసత దేశభక్తి ఈ దేశ ప్రజలు నా వాళ్ళు అని ఈ దేశం కోసం ప్రజాస్వామ్య బద్ధంగా రాజ్యాంగానికి లోబడి ప్రజల మధ్యనే బతుకుతూ ప్రజల కష్టాలను అర్థం చేసుకుంటూ ఒక శక్తివంతమైన విద్యార్థి శక్తిని జాతీయవాదం వైపు నడిపించిన చరిత్ర అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వామపక్ష తీవ్రవాదం వల్ల అశాంతి అలజడి ఆందోళనకరమైన పరిస్థితులలో యూనివర్సిటీలలో కాలేజీలలో ఏబీవీపీ జాతీయ భావాన్ని పెంపొందించడంలో 40 మంది కార్యకర్తలను కోల్పోయింది ఇటువంటి కఠిన సమయంలో ధైర్యంతో విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ప్రజాస్వామ్య బద్ధంగా తెలంగాణ ప్రాంతంలో శాంతియుత వాతావరణం యూనివర్సిటీలో విద్యా వాతవరణాన్ని పెంపొందించడంలో కృషి చేశారు కాకతీయ యూనివర్సిటీలో 1981 జనవరి 26 రోజున జాతీయ జెండా ఎగరేసారని ఎగరవేయడం తప్పని నక్సల్స్ బెదిరింపులకు లెక్క చేయక సామా జగన్ మోహన్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. జాతీయ జెండా ఎగరవేసిన క్రమంలో అతి కిరాతకంగా నక్సల్స్ హత్య చేశారు, నల్గొండలో నాగార్జున కళాశాలకు చెందిన ఏచూరి శీనన్న అలాగే 1997లో మేరెడ్డి చంద్రన్న ఉస్మానియా యూనివర్సిటీలో నక్సలైట్ల తూటాలకు ఆత్మార్పణమయ్యారు. ఈ విధంగా ఎంతోమంది విద్యార్థి నాయకులు అమరులైనప్పటికీ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఈరోజుకు ఏబీవీపీ దేశంలోనే నెంబర్ వన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా వెలుగొందుతుంది రానున్న రోజుల్లో అఖిల్ భారతీయ విద్యార్థిపరిషత్ విద్యార్థి సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తుందని వారు అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఇండియన్ ఆర్మీలో చేరాలి లేదంటే ఏబీవీపీ లో పని చేయాలి దేశం కోసం పనిచేసే ఏకైక విద్యార్థి సంస్థ ఏదైనా ఉంది అంటే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని చెప్పి గర్వంగా చెప్పుకోవచ్చు తెలంగాణ మలిదశ ఉద్యమంలో, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో అతి కీలకమైన పాత్ర పోషించింది, ఇలా చెప్పుకుంటూ పోతే ఒక దేశ సేవ చేయడంలో అతి ముఖ్యమైన పాత్ర పోషించంది అని అఖిలభారతి విద్యార్థి పరిషత్ కార్యకర్తలు దేశం కోసం పనిచేసే కార్యకర్తలు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ మెదక్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాను ప్రసాద్, నవీన్ కుమార్, ఏబీవీపీ జిల్లా వ్యవస్థా ప్రముఖ సాయిలు, నాయకులు ప్రశాంత్, రాజేష్, రాదేష్, వికాస్, బద్రి, భాను, మనోహర్, రతన్, సాహితీ తదితరులు పాల్గొన్నారు.

# కులసంఘాల భవనాలకు నిధుల వరద

### సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్న గంగుల



**కరీంనగర్, జూలై 9 (సమ సమాజం):** తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందని బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కేసీఆర్ సర్కారు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కుల సంఘాల భవన నిర్మాణాలకు నిధుల వరద పారిస్తుందన్నారు. జిల్లాకేంద్రంలోని కార్ఖానాగడ్డ అంబేద్కర్ మెమోరియల్ క్లబ్‌లో రూ. 52లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌తో పాటు నూతన భవన నిర్మాణాన్ని మేయర్ సునీల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ సభ్యుల విజ్ఞప్తి మేరకు రూ. 52లక్షల నిధులు కేటాయించడంతో పాటు రీడింగ్ రూమ్, లైబ్రరీ తదితర సదుపాయాలు కల్పించామన్నారు. సమైక్య రాష్ట్రంలో కుల వృత్తులతో పాటు వెనుకబడిన కులాల సంక్షేమం, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపై పాలకులు పూర్తి నిర్లక్ష్యం చూపారని, గత పాలకుల నిర్లక్ష్యంతో కుల సంఘ భవనాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఆరోపించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎడ్ల సరిత, మెండి శ్రీలత, కుర్ర తిరుపతి, మేచినేని అశోక్ రావు, వంగల పవన్, పిట్టల శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు కొంపెల్లి రామన్ కుమార్, శ్యామ్ సుందర్, రామ్ కుమార్, రవీందర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మై హోమ్ సంస్థకు పంచాయతీశాఖ షాక్

### విస్తరణ పనులు ఆపాలని ఆదేశాలు

**సూర్యాపేట, జూలై 9 (సమ సమాజం):** 'మై హోమ్' సంస్థకు పంచాయతీశాఖ రెండోరోజు షాక్ ఇచ్చింది. సిమెంట్ పరిశ్రమలో నాలుగో యూనిట్ విస్తరణ పనులను ఆపాలని పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు ఆదేశాలిచ్చారు. 1.75 ఎంటీపీఏస్ క్లింకర్, సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యంతో. 32 హెక్టార్ల విస్తీర్ణంలో సిమెంటు పరిశ్రమను మై హోమ్ ఇండస్ట్రీస్ నిర్మిస్తోంది. ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న కట్టడాలను వెంటనే నిలిపివేయాలని గ్రామపంచాయతీ అధికారులు ఆదేశించారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1057లో 630 ఎకరాల భూమి ఉంది. అందులో 150 ఎకరాల భూదానోద్యమ భూమి, మరో 18 ఎకరాల సీలింగ్ భూమి ఉంది. అలాగే, మైహోమ్ సిమెంట్స్‌కు 131 ఎకరాలు ఉండగా, మిగతా 330ఎకరాలు రైతుల పట్టా భూమి ఉంది. కాగా, 2009లో భూదాన్ భూమిలో మైహోమ్ సిమెంట్స్ యాజమాన్యం కట్టడాలు చేపడుతోందంటూ పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు లోకాయుక్త సుమోటోగా స్వీకరించింది. భూదాన్ భూమిని స్వాధీనం చేసుకోవాలని అదే ఏడాది రెవెన్యూ శాఖను హైకోర్టు ఆదేశించగా.. దీనిపై మైహోమ్ యాజమాన్యం అప్పీల్ చేసుకుంది. ఆ తర్వాత, 2012 డిసెంబరులో హైకోర్టు స్టే ఆర్డర్ జారీ చేయగా, కొంతకాలం నిర్మాణ పనులు ఆగిపోయాయి. ఇటీవల మైహోమ్ యాజమాన్యం భూదాన్ భూమిలో మళ్లీ నిర్మాణాలు చేపడుతుండడంతో గ్రామస్థులు అడ్డుకున్నారు.

## సీతక్క జన్మదిన సందర్భంగా నవోదయ ర్యాంకర్స్‌ను సన్మానించి సత్కరించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



సంగారెడ్డి, **జూలై 9 (సమ సమాజం):** ఉమ్మడి మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో కీర్తిశేషులు స్వర్గీయ పట్లోల కిష్టరెడ్డి ఎమ్మెల్యే తెలంగాణ పబ్లిక్ అకౌంట్ చెర్మన్. గారి స్వగృహం లో సీతక్క జన్మదిన సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా లోని వర్గల్ నవోదయ కి ప్రవేశ పరీక్షలో జిల్లా లోనే ఉత్తమంగా 3,4 ర్యాంకులు సాధించన అప్తుడు సర్దార్ కుమారులు ట్విన్స్ రాంప్రసాద్, కృష్ణ ప్రసాద్ గారి ని ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శఖర్ రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలో ఎదుగాలని నారాయణఖేడ్ కి మంచి పేరు ప్రతష్ఠలు తీసుకురావాలి అని చెప్పారు. ఇట్టి కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజి రెడ్డి. గుండె రావు సర్పంచ్. జిల్లా ఉపధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపధ్యక్షుడు బి.రాజు. లోకేష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకుడు ,రాంచేందర్ మాజీ ఎంపీటీసీ. శివరాజ్. భూమన్నా. సంగుపటేల్. సంగమేష్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అమర్‌నాథ్ వరదల్లో క్షేమంగా జనగామ వాసులు


### క్షేమంగా ఉన్నట్లు బంధువులకు సమాచారం



హైదరాబాద్,జూలై9(ఆర్ఎన్ఎ): జమ్మూకశ్మీర్‌లోని అమర్‌నాథ్‌లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షాలకు వరద పోటెత్తింది. దీంతో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది భక్తులు చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. తెలంగాణకు చెందిన పలువురు భక్తులు సైతం అమర్‌నాథ్ యాత్రలో చిక్కుకు పోయారు. జనగామ జిల్లాకు చెందిన తాడూరి రమేశ్, జిల్లా సత్యనారాయణ, పల్లెల లక్ష్మీనరసయ్య, సిద్ధి లక్ష్మి దంపతులు చిక్కుకుపోయారు. నలుగురు ఈ నెల 3న ఢిల్లీకి బయలుదేరారు. అక్కడి నుంచి మరో ట్రైన్‌లో జమ్మూ వరకు వెళ్లారు. ఆ తర్వాత వాహనంలో పహిల్గామ్ వెళ్లి.. అక్కడి నుంచి కాలినడకన అమర్‌నాథ్ వద్దకు చేరుకున్నారు. కిలోమీటర్ దూరంలో ఉన్న సమయంలో వరద నీరు పోటెత్తడంతో ఆర్మీ యాత్రను నిలిపివేస్తున్నట్లు ఆర్మీ జవాన్లు తెలిపారంటూ బంధువులకు సమాచారం ఇచ్చారు. శుక్రవారం రాత్రంతా చిమ్మచీకట్లో భయం భయంగా గడిపినట్లు శనివారం ఫోన్ ద్వారా బంధువులకు తెలిపారు. అలాగే జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన, పట్టణానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్, మహేందర్‌తో పాటు సుమారు ఆరుగురు మిత్రులు కలిసి అమర్‌నాథ్ యాత్రకు వెళ్లారు. సాయంత్రం గుహ వద్ద జరిగిన వరద ప్రవాహానికి దగ్గరలోనే ఉన్నామని, తమ కళ్ల ఎదుటే ప్రమాదం జరిగిందని బంధువులకు సమాచారం ఇచ్చారు. శనివారం ఉదయం భద్రతా బలగాలు తమను సురక్షిత ప్రాంతానికి తరలించిందని, తామంతా క్షేమంగానే ఉన్నట్లు సమాచారం ఇచ్చారు.

# కోయపోషగూడెం ఘటనపై స్పందించిన మహిళా కమిషన్

### సుమోటోగా కేసు స్వీకరించినట్లు సునీతా లక్ష్మారెడ్డి వెల్లడి



**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** మంచిర్యాల జిల్లా కోయపోషగూడెంలో జరిగిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి విచారణకు ఆదేశించారు. గిరిజన మహిళలపై జరిగిన దాడిని చైర్ పర్సన్ ఖండించారు. ఈ ఘటనను మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించిందని చైర్ పర్సన్ ప్రకటించారు. ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, రామగుండం సీపీ, మంచిర్యాల డీసీపీలను సునీతా లక్ష్మారెడ్డి ఆదేశించారు. ఆదివాసీ మహిళలకు రాష్ట్ర మహిళా కమిషన్ అండగా ఉంటుందని, వారికి ప్రభుత్వ పక్షాన న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# డబుల్ ఇళ్లకోసం వర్షంలో నిరసన

**హైదరాబాద్, జూలై 9 (సమ సమాజం):** ఏళ్లు గడుస్తున్నా తమకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించలేదని బాధితులు వర్షంలో నిరసన తెలిపారు. ఈ ఘటన నాగోల్ బండ్లగూడలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ... తమకు ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేపర్ లకు మాత్రమే పరిమితం అయ్యాయని, ఇళ్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులను కలిసి తమ గోడు వెల్లబోసుకున్న ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్యం చేశారు. వర్షాలు కురుస్తుండంటంతో సొంత ఇళ్లు లేక రోడ్ల మీదనే జీవనం చాలిస్తున్నామని తెలిపారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించే తాము వేలల్లో అద్దెలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డితో తాను అప్పట్లో రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని దెబ్బలు తిన్నానని, అయినా తనకు ఇల్లు రాలేదని ఓ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అడుగడుగునా అన్యాయమే జరుగుతోందని, చివరకు ఉండడానికి కూడాలేని పరిస్థితి దాపురించిందని కన్నీటి పర్యంతం అయ్యాడు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ స్పందించి తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని బాధితులు డిమాండ్ చేశారు.




# చలన చిత్రం

## కోల్‌ఫీల్డ్ నేపథ్యంలో అక్షయ్ సినిమా




బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ కుమార్ మరోసారి సింగ్‌గా అభిమానులను అలరించబోతున్నాడు. 2008లో సింగ్ ఈజ్ కింగ్ అంటూ సెన్సేషన్ క్రియేట్ చేసిన అక్షయ్..మరోసారి సింగ్ పాత్రలో ఫ్యాన్స్ ను ఖుషీ చేయబోతున్నాడు. ప్రస్తుతం అక్షయ్ కుమార్ టిను సురేష్ దేశాయ్ దర్శకత్వంలో నటిస్తున్నాడు. ఈ మూవీలోనూ అక్షయ్ పంజాబీ పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీలో అక్షయ్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ లీకైంది. ఎరుపు కలర్ తలపాగాతో పాటు బ్లూ కలర్ షర్ట్ ధరించిన అక్షయ్ కుమార్..భయంకరంగా చూస్తున్నాడు. అక్షయ్ తన పాత్ర కోసం గడ్డం పెంచాడు. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ అభిమానులు ఆకట్టుకుంటోంది. పూజా ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నిర్మాణం అవుతున్న ఈ చిత్రం టైటిల్?ను ఇంకా ప్రకటించలేదు. అయితే 1989లో రాణిగంజ్ కోల్‌ఫీల్డ్‌లోని గనిలో చిక్కుకున్న 64 మంది మైనర్లను రక్షించిన మైనింగ్ ఇంజనీర్ జస్వంత్ సింగ్ గిల్ కథే.. సినిమాగా రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ లండన్ లో జరుగుతోంది. యార్క్‌÷ర్ ఫీల్డ్‌లో చిత్రం షూటింగ్ జరుగుతుండగా.. ఓ అభిమాని ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో..వైరల్ అయింది. 100 ఎకరాలకు పైగా భూమిలో ఈ మూవీ షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం.

## బ్రిగేడియర్ విష్ణు శర్మ పాత్రలో సుమంత్



అక్కినేని ఫ్యామిలీ నుండి వచ్చిన హీరోలలో సుమంత్ ఒకడు. అప్పట్లో ఈయనకు విపరీతమైన ఫాలోయింగ్ ఉండేది. సత్యం, గౌరి, ధన51, గోదావరి వంటి సినిమాలతో యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఏర్పరుచుకున్నాడు. చాలా కాలం తర్వాత మళ్ళీరావా చిత్రంతో వచ్చాడు. కమర్షియల్‌గా ఈ చిత్రం ఘన విజయం సాధించకపోయినా, సుమంత్ నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఈయన అనగనగా ఓ రౌడి అనే యాక్షన్ సినిమాను చేస్తున్నాడు. ఇదివరకే చిత్రం నుండి విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇదిలా ఉంటే ఈయన దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సీతారామంలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. తాజాగా ఈయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రంలో బ్రిగేడియర్ విష్ణు శర్మ పాత్రలో సుమంత్ నటిస్తున్నాడు. తాజాగా విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో సుమంత్ ఆర్మీ అధికారిగా మీసం కట్టుతో ఆకట్టుకుంటున్నాడు. లేటెస్ట్‌గా విడుదలైన ఈ పోస్టర్‌కు ప్రేక్షకుల నుండి విశేష స్పందన వస్తుంది. ఇటీవలే విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దుల్కర్ లెఫ్టినెంట్ రామ్ పాత్రలో నటిస్తున్నాడు. మృనాళ్ థాకూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. నేషనల్ క్రష్ రష్మిక మందన్న కాశ్మీర్ ముస్లిం అమ్మాయిగా కథను మలుపు తిప్పే పాత్రలో నటిస్తుంది. స్వప్న సినిమాస్ బ్యానర్‌పై స్వప్న దత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి పి.ఎస్ వినోద్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఆగస్టు 5న విడుదల కానుంది.

## 12న విడుదలవుతున్న మాచర్ల నియోజకవర్గం



నితిన్ హీరోగా రూపొందుతున్న లేటెస్ట్ మూవీ 'మాచర్ల నియోజకవర్గం'. ఈ సినిమా ఈవెంట్‌కు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్ ను ఇచ్చిది చిత్రబృందం. ప్రముఖ ఎడిటర్ ఎం ఎస్ రాజశేఖర్ రెడ్డి తొలిసారిగా ఈ మూవీ ద్వారా మెగా ఫోన్ పడుతున్నారు. ఇందులో నితిన్ సరసన క్యాథరీన్ థ్రెసా , కృతి శెట్టి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. గత ఏడాది నితిన్ నుంచి వచ్చిన 'రంగ్ దే', 'చెక్' సినిమాలి ఆశించిన విజయాలను ఇవ్వలేకపోయాయి. దాంతో ఇప్పుడు నటిస్తున్న 'మాచర్ల నియోజకవర్గం' మూవీతో హిట్ కొట్టాలనే కసితో ఉన్నాడు. పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు.ఆదిత్య మూవీ ఎంట్టంల్గ÷న్మెంట్స్, శ్రేష్ట్ మూవీస్ సంస్థలపై భారీ బ్జడెట్‌తో ఈ మూవీని నిర్మిస్తుండగా, దీనికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నాడు. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఈ సినిమాలో నితిన్ కలెక్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే, ఈ సినిమాలో హీరోయిన్ అంజలి ఒక మాస్ సాంగ్ చేస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ప్రోమోను వదిలారు. మాస్ ఆడియన్స్ కోసమే అనేట్టుగా ఉన్న ఈ సాంగ్ సినిమాకి బాగా హైలెట్ అవుతుందనీ మేకర్స్ చెబుతున్నారు. 'రా రెడ్డి ఐయాం రెడీ' అనే పల్లవితో సాగె ఈ సాంగ్ ప్రోమో ఇప్పటికే యూట్యూబ్ లో సూపర్ గా రెస్పాన్స్ సొంతం చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న మాచర్ల నియోజకవర్గం మూవీని ఆగస్టు 12న విడుదల భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in